కవితలు

# ఏకత్వ జ్ఞానం



డా॥ పి. విజయలక్ష్మీ పండిట్

(విశ్వపుత్రిక)

# ఏకత్వజ్ఞానం

ఆ మూర్ఖ మానవులను
ఎవరుద్ధరిస్తారు?
యుగయుగాల
పరిణామాల సుఫలమైన
మానవజాతినే
తుడిచిపెట్టే యత్నం,
వారి తలలపై వ్రేలాడే
ఆ ఖడ్గాన్ని గుర్తించలేకున్నారు.

చూడనీ వారిని
పూడ్చిపెట్టే స్థలం లేక
సమయం దొరకక
గుట్టలుగా పడివున్న
ఆ మానవకళేబరాలను.

దయలేని తుఫాను
వ్రేళ్ళతో పెకలించి
తుడిచిపెట్టగా
మిగిలిన పచ్చని
చెట్లకాండాలను
విరిగి పడిన కొమ్మలను
తలపిస్తున్నాయి
ఆ యుద్ధభూమి అవశేషాలు.

# ఉద్వేగ తరంగాలు

ఈ రోజు ఉదయం
అందమైన పిట్టల కువకువలు
నన్ను నిద్ర లేపాయి.

ఆ రెండు చిన్న పక్షులు
మా కిటికీ ప్రక్కన వున్న
చిన్ని గుబురు తోటకు
రోజు వచ్చే అతిథులు,
మా తనయ
దీప్తిని గుర్తుచేశాయి.

ఆ గుబుర్లలో తిరుగాడే
ఆ పిట్టలను చూచి
మా చిన్నారి...
ఎంతో సంబరపడిపోయేది.

ఈ రోజు పిట్టలు కాస్త
ఎక్కువసేపు గడిపాయి.
బహుశ...
తమ స్నేహితురాలికి
జన్మదిన శుభాకాంక్షలు
తెలుపడానికేమో!

# దారిపై ఆడపిల్ల

నాలుగు రోడ్ల కూడలిలో
నా కారాగింది.
పక్కన దారిపై ఆగాయి నా చూపులు,
ఆశ్చర్యంతో విచ్చుకున్నాయి నా కన్నులు.
మూడు సంవత్సరాల
ఓ... ఆడపిల్ల
నృత్య విన్యాసాలు చేస్తూందక్కడ.

పావడా చోలి వేసి,
రంగుల పరికిణీ చుట్టి,
మొహానికి ఒత్తుగా పౌడరు రాసి,
ఎఱ్ఱటి తిలకం దిద్ది,
కండ్లకు కాటుక పులిమింది.

ఆరేళ్ల అన్న వాయించే
డోలు శబ్దాలకు లయబద్ధంగా
నృత్యం చేస్తుంటే...
మెడలో రంగు రంగు పూసల సరాలు,
చేతుల గాజులు శబ్దాలు చేస్తున్నాయి.
చిన్న ఇనుపచక్రంలోకి
తన లేత శరీరాన్ని
దొప్పిస్తూ బయటకి తీస్తూ...
నృత్య విన్యాసాలు చేస్తూంది.

# ఓ... పిచుకా... నా నేస్తమా!

ఎక్కడికి వెళ్ళావు?
ఓ పిచుకా...!
నా నేస్తమా...
కానరావడం లేదు నీవు.

ప్రతిరోజు
దినచర్యలో భాగంగా
వసారాలో నీకోసం
ఎదురుచూస్తున్నాను,
నీవు నీ కుటుంబంతో వచ్చి
చెవులకింపుగా చేసే
కువకువ శబ్దాలు వినాలని,

వసారాలో వడ్లగింజలున్న
మట్టి పెంకు అంచులపై
నీ కాళ్ళాన్చి
నీ తల తోక నాడిస్తూ
గింజలు తినే...
నీ కదలికలు
నాకెంతో ఇష్టం.

చిన్న పక్షివైనా
నలుపు మట్టిరంగు మచ్చలతో
లేత గులాబీ రంగు ముక్కుతో

# విశ్వంలోకి ప్రయాణం

హబుల్ టెలిస్కోపు
నన్ను తీసుకెళుతూంది...!
అంతరిక్ష తవ్వకాలలో
పురాతన విశ్వాన్ని
వీక్షింపచేయడానికి,

విచ్చుకుంటున్నాయి
రంగురంగుల అద్భుత ప్రపంచాలు
విశ్వం పొరలలోకి
దూసుకువెళుతూంటే
నా దృష్టి అసంఖ్యాక
నక్షత్రాల సమూహాల గుండా
పరుగులు తీస్తూంది.

వెలుగు ఎటు చూచినా వెలుగు!
విశ్వం అంచులకు చేరాను
కాలంలో పదమూడు బిలియన్
కాంతి సంవత్సరాలు వెనుకకు వెళ్ళాను
ఒక బిలియను కాంతి సంవత్సరాల
విశ్వాన్ని వీక్షించడం
ఓ అద్భుత అనుభవం
నాలో ఉబికింది కృతజ్ఞతాభావం,

## కాలమా నీవెక్కడ?

తనకంటూ ఓ అస్థిత్వం లేని కాలం
కరిగిపోతోంది నిరంతరంగా
మనిషి ఆలోచనలలో...
మనిషి మస్తిష్కమే కాలం ఉనికి.
ప్రతి మనిషి వర్తమానకాలంలోనే
తన భూత భవిష్యత్కాలాలలోకి
తొంగి చూస్తుంటాడు.
అంటే... గడుస్తున్న ఆ క్షణాలు,
గడచిన జ్ఞాపకాలు,
గడపబోయే కాల ఆశయాల
మూడింటి సంగమ కాలం
వర్తమానమే కదా...!
మన మనసు సృష్టించే ఊహలే
కాలాన్ని దూరాన్ని కొలిచే కొలబద్దని
తన మనసే కాలం నివాసమని
ఆలోచించడు మనిషి
ఎందుకంటే... కాలాన్ని
తన ఆధీనంలో ఉంచుకున్న మనసు
మనిషి అసలు చైతన్యాన్ని
మూల కూర్చోబెట్టి
తానే ఆ మనిషినని విర్రవీగుతుంది.
వర్తమాన కాల ఆ జీవక్షణాలలో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ekatva+Gnanam**

* * *